క్లుప్తంగా

విగ్రహాల ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న గ్రామస్తులు

చిలుకూరు : మండలంలోని పాత చిలుకూరులో ఈనెల 12న నిర్వహించనున్న బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలని ఆ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం స్థానికంగా గల చెన్నకేశవ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సిరికొండ అనంతకృష్ణాచార్యులు తెలిపారు. విగ్రహాల ఊరేగింపు, హోమం, అన్నదాన కార్యక్రమాలు ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నడిగూడెం : మండల పరిధిలోని చెన్నకేశ్వాపురంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత కన్సల్టెంట్‌లు లక్ష్మీనారాయణ, గోపి మాట్లాడుతూ.. ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన బీమా పథకాలైన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, సైబర్ క్రైమ్, అసంఘటిత మొబైల్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పి.ఉపేందర్, దార అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాంరెడ్డి, ఉపాధ్యాయుడు సతీష్‌లను శుక్రవారం స్థానిక సర్పంచ్ సపావట్ మీనా సక్రియా ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వేసవిలో రెండు నెలలు ఎంతో కష్టపడి ప్రత్యేకంగా ఉచిత కోచింగ్ ఇవ్వడంతో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎస్‌ఎంసీ చైర్మన్, అంగన్‌వాడీ టీచర్లు, వార్డుసభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చింతలపూడి రాములు ఆదర్శప్రాయుడు



రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు చింతలపూడి రాములు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చింతలపూడి రాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు స్మారకస్థూపానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాములు జీవితం ప్రతిఒక్కరికి అనుసరణీయమని, ఆనాటి ఈ ప్రాంత కమ్యూనిస్టు నాయకుల జీవితాలను డిజిటల్ హిస్టరీ రూపంలో తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, విద్యాకర్, రమేష్, సీత, విజయ, రమేష్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, వెంకన్న, స్వామి, స్టాలిన్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో కబరస్థాన్ చుట్టూ నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు లలిన్‌పాషా, సయ్యద్ హుస్సేన్, జమాల్ సాహెబ్, సైదామీరా, మదార్ సాహెబ్, జాని, రియాజ్, ఖాదర్‌బాబు, పాషా పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాలు ఎగురవేశారు. అమరవీరుల స్మారకస్థూపానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు.

- సాక్షి నెట్‌వర్క్



కోదాడ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య తదితరులు



హుజూర్‌నగర్ : దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తదితరులు



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య



నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్‌లో సీపీఐ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన నాయకులు



హుజూర్‌నగర్ : కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్



హుజూర్‌నగర్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి



మోతె : పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది



మఠంపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పార్వతి



చిలుకూరు : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



గరిడేపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెండెం సుజాత



కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే, ఎంపీపీ



హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు



పాలకవీడు : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీదేవి తదితరులు



మేళ్లచెరువు : జెండా వందనం చేస్తున్న ఎంపీపీ



మునగాల : సీఐ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీఐ వీరరాఘవులు



కోదాడ : వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు తదితరులు



నడిగూడెంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ జ్యోతి



నేరేడుచర్లలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురం, కరివిరాల, చెన్నకేశ్వాపురం గ్రామాల ప్రజలు ఇళ్ల స్థలాల కోసం ఈనెల 6వతేదీ లోపు ఆయా గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ టి.నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్‌కార్డు దారులు అర్హులని, శనివారం నుంచి దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అందజేయాలని ఆయన తెలిపారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఇండ్ల ధనమూర్తి, అధ్యక్షుడు

మోతె : మండల కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మోతె గ్రామానికి చెందిన ఇండ్ల ధనమూర్తి, ఉపాధ్యక్షుడిగా నూకల ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా అంబటి వెంకటరెడ్డి, కోశాధికారిగా నవిలె సాయి, కో ఆర్డినేటర్‌గా గగ్గినపల్లి సుదర్శన్‌రెడ్డితో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ : కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులను కాపాడటంలో సీఐటీయూ ముందుంటుందన్నారు. అనంతరం పలువురు విద్యుత్ రీడింగ్ కార్మికులు సీఐటీయూలో చేరగా వారికి సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, జిల్లా నాయకులు ఎం.ముత్యాలు, నాగేశ్వరరావు, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర కుంకుమార్చనలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో సహస్ర కుంకుమార్చనలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చన కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, కిరణ్‌కుమార్‌గౌడ్, ఉపేందర్, రమేష్, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అద్దంపట్టనున్న దశాబ్ది ఉత్సవాలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలో జరిగిన అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలు అద్దంపట్టనున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత సాధించిన ప్రగతి, అభివృద్ధి ప్రతి పౌరుడికి అర్థమయ్యేలా దశాబ్ది ఉత్సవాలలో అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రభుత్వం చేసిన చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధిని ప్రజలందరికీ అర్థం అయ్యేలా వివరించాలన్నారు. నియోజకవర్గంలో రూ.3,500 కోట్ల అభివృద్ధిని కూడా ప్రతి పౌరుడికి అర్థం అయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమాలు విజయవంతం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, ఆర్డీఓ వెంకారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, డీఈలు వెంకటకృష్ణయ్య, స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రవి, జయబాబు, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, పార్వతి, జ్యోతి, సుజాత, జెడ్పీటీసీ కె.సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్లు రంగాచారి, అప్పిరెడ్డి, సీఐ రామలింగారెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి



చిలుకూరు : బడిబాట కరపత్రాలను విడుదల చేస్తున్న సర్పంచ్, హెచ్‌ఎం, తదితరులు

చిలుకూరు : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చిలుకూరు సర్పంచ్ కొడారు బాబు, స్థానిక జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో బడిబాట కార్యక్రమ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, అలసకాని వెంకటయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీ, విద్యావేత్తలు అంజయ్య, హుస్సేన్, గ్రామ కార్యదర్శి శోభన్‌బాబు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



నడిగూడెం : సిరిపురంలో కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం యలమర్తి శౌరి కోరారు. శుక్రవారం మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వై.రమేష్, ఉపాధ్యాయులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

కోదాడ : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని, ఆమె వల్లే తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నేరవేరిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోనియా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారం కోల్పోతామని తెలిసినా లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగం చేసి రాష్ట్రాన్ని ఇస్తే బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా, అవినీతికి కేరాఫ్‌గా మార్చారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, పారా సీతయ్య, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, షమ్మి, బాగ్దాద్, ముస్కు శ్రీనివాసరెడ్డి, కర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన పోరాటం ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, ఎంపీటీసీ ఉపేందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయకులు అజయ్, పిచ్చిరెడ్డి, పాండునాయక్, అనంతరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, సైదాల్, రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీరాములు, సుఖేందర్ గౌడ్, వీరబాబు, వెంకన్న, మట్టయ్య తదితరులున్నారు.



కోదాడ : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



హుజూర్‌నగర్‌లో..



నేరేడుచర్లలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిలుకూరులో..

సోనియాతోనే తెలంగాణ కల సాకారం..


హుజూర్‌నగర్ : జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీతోనే తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, టీపీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని ఇందిరా భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రవణ్‌కుమార్, సంపత్‌రెడ్డి, నాయకులు గిరిబాబు, మల్లయ్య, వీరబాబు, సైదా, జైలు, కృష్ణ, యోహాన్, ముక్కంటి, రామ్మూర్తి, రాము, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఉద్దండు, జ్ఞానయ్య, పాల్గొన్నారు.

చిలుకూరు : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలి

హుజూర్‌నగర్ : బహుజన తెలంగాణ కోసం ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బి.మల్లేష్‌యాదవ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో అమరవీరుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో, వందల మంది అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు అమరుల త్యాగాలు, అపహాస్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో దొరలు, భూస్వాములు మాత్రమే బాగుపడ్డారని అన్నారు. కానీ బహుజన తెలంగాణలో సబ్బండ కులాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని, దశాబ్ది ఉత్సవాలను ప్రజలు బహిష్కరించాలని కోరారు. ఉత్సవాలకు కౌంటర్‌గా ప్రజలకు అసలు నిజాలను చెపుతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు నవీన్‌కుమార్, నర్సింహారావు, ఉపేందర్, మంద రవి, గోవింద్, మట్టపల్లి, రామస్వామి, వెంకటేశ్వర్లు, రమణ, పాల్గొన్నారు.

ఉత్సవాలు జరుపుకునే హక్కు బీఆర్‌ఎస్‌కు లేదు



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

కోదాడ : యువకులు, విద్యార్థులు ఆత్మబలిదానం చేసి సాధించి పెట్టిన తెలంగాణ రాష్ట్రంలో అధికారం చెలాయిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు జరుపుకునే నైతికహక్కు లేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితలకు మూడు ఎకరాలు ఇస్తానని దగా చేశారని, కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితుడు సీఎం అని ఇలా అన్ని విషయాల్లో మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు తెలంగాణను పాలించే హక్కు లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి వీఆర్‌ఎస్ ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే అవినీతి పరాకాష్టకు చేరిందని దళితులకు ఇచ్చిన దళితబంధులో కూడా రెండు నుంచి మూడు లక్షల లంచం తీసుకున్నా కనీస చర్యలు లేవన్నారు. సమావేశంలో కందుకూరి ఉపేందర్, పాతకొట్ల శ్రీనివాస్, గోపాల్‌యాదవ్, ఉపేందర్‌గౌడ్, వీరబాబు, మంజుల, సురేష్, గుంటి రవి తదితరులు పాల్గొన్నారు.